Eenadu

[www.website.com] [Copyright Notice] **Hyderabad** [Date]

# ఉత్సాహంగా సాగిన కుక్‌ఫెస్ట్



వంటలు తయారు చేస్తున్న మహిళలు

**మాదాపూర్, న్యూస్‌టుడే:** అన్‌ముక్త్ ఫెస్టివల్‌లో భాగంగా బుధవారం మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్‌లో కుక్‌ఫెస్ట్ పేరిట వంటల తయారీ కార్యశాలను ఏర్పాటు చేశారు. వయసు మీద పడిన వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. వెస్టిన్ హోటల్ చెఫ్‌ల సహకారంతో మహిళలు పలు రకాల వంటకాలను సిద్ధం చేశారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన మహిళలు ఒక్కో రకం వంటకాన్ని తయారుచేశారు. పిజ్జాలు, మిఠాయిలు, సూప్, పాస్తాలను తయారు చేశారు. అనంతరం వాటిని రుచిచూశారు. ఇలా అందరూ ఒక్క చోట కలుసుకొని కొత్త రకం వంటలు చేయడం, నేర్చుకోవడం ఆనందంగా ఉందని మహిళలు పేర్కొన్నారు.